జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

ఆదివారం | 18 | మే. 2025 | పేజీలు 3



# విద్యుత్ అండర్ కేబుల్ నిర్మాణ పనుల ప్రతిపాదనల పై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజాజ్యోతి) :** స్థానిక మధిర పట్టణంలో ఆత్కూరు క్రాస్ రోడ్ నుండి నందిగామ బైపాస్ రోడ్డు వరకు మరియు ఆర్ వి కాంప్లెక్స్ నుండి బస్టాండ్ వరకు భూగర్భ కేబుల్స్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యేవిధంగా తయారుచేసిన ప్రతిపాదనలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మధిర పట్టణంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. ఇప్పటికే విద్యుత్ శాఖ అధికారులు తయారుచేసిన సుమారు 40 కోట్ల అంచనాతో 18 కిలోమీటర్ల 11 కెవి కేబుల్ వర్క్స్, 12 కిలోమీటర్లు ఎల్ టి కేబుల్ వర్క్స్ సంబంధించిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించనున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఖమ్మం సర్కిల్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసచారి, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఎస్ఈ రంజిత్ రెడ్డి, మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, విద్యుత్ శాఖ డిఇ లు శ్రీనివాసరావు, హీరాలాల్, ఏడీఈ లు అనురాధ, కిరణ్ చక్రవర్తి, నాగమల్లేశ్వరరావు లతోపాటు మధిర సబ్ డివిజన్ ఏఈలు అనిల్ కుమార్, అనూష, మైథిలి, గణేష్ లు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజంలో అసమానతలను తగ్గించే అవకాశం



**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఉన్న వనరులను ఉపయోగించుకొని విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదిగి ఇతరులకు తోడ్పాటు అందించాలి**

**10వ తరగతి ఫలితాలలో ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ విద్యార్థులకు ప్రోత్సాహక నగదు, ల్యాప్‌టాప్ లు, దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**

3 లో

# మత్స్య పరిశోధన కేంద్రంలో మత్స్యకారులకు శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోండి





**కూసుమంచి, మే 17 (ప్రజా జ్యోతి) :** మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి ఆర్థిక సహకారంతో తెలంగాణ మత్స్య కారులకు జరుగుతున్న జలాశయాలలో మత్స్య అభివృద్ధి యాజమాన్య పద్ధతులు అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం 3వ రోజు కార్యక్రమంలోడాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త , హెడ్ మాట్లాడుతూ నెల రోజులు నేర్పించాల్సిన ఈ కార్యక్రమాన్ని పట్టుదల, కృషి నిబద్ధతతో మా శాస్త్రవేత్తలు మూడు రోజుల్లోనే మత్స్య రైతులకు సంపూర్ణంగా అర్థమయ్యేలా క్షేత్రస్థాయిలో రైతులకు తర్ఫీదు ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా చేపల పెంపకంలో వాడే వివిధ రసాయన పదార్థాల లాభనష్టాల గురించి మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించారు కావున మన మత్స్య రైతులు అందరూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగ పర్చుకోవాలని కోరారు బి. నాగులు నాయక్, డిస్ట్రిక్ట్ ఫిషరీస్ ఆఫీసర్,మాట్లాడుతూ తెలంగాణ మత్స్యకారులు చేపల పెంపకం తో పాటు చేపల విలువ ఆధారిత ఉత్పత్తులు మరియు చేపల మార్కెటింగ్ మీద కూడా దృష్టి సారించి మంచి లాభాలను పొందాలని సూచించారు. శ్రీ.పి శాంతన్న మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ చేపల చెరువులలో వాడే చేపల మేత తయారీ, బయోమాస్ క్యాలిక్యులేషన్, ఫీడింగ్ రేషియో మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులకు అందిస్తున్న వివిధ రకాల సబ్సిడీ స్కీమ్లగురించితెలంగాణముత్యకారులకుసంక్షిప్తంగాతెలియపరిచారు. అదేవిధంగా శ్రీ బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ చేపల పెంపకంలో నీటి నాణ్యత ప్రమాణాలు, వాటి యొక్క గుణగణాలను గూర్చి వివరిస్తూ, వాటిని వాటర్ కిట్స్ సహాయంతో ఏలా నిర్ధారించాలో క్షేత్రస్థాయిలో రైతుల చేత నిర్ధారణ చేసి చూపించారు. అలాగే చేపల చెరువులలో నీటి యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. పాలేరు శ్రీ ఎస్. నాగరాజు సీనియర్ రీసెర్చ్ ఫెల్లో, మత్స్య పరిశోధనా స్థానం, మాట్లాడుతూ చేపల చెరువులలో సర్వసాధారణంగా వచ్చే చేపల వ్యాధులను గూర్చి మరియు వాటి యొక్క నివారణ మార్గాలను గురించి అదేవిధంగా చేపలకు వచ్చే వ్యాధులను నిర్ధారించడానికి, వ్యాధి నివారణ చర్యలు చేపట్టడానికి, కేంద్ర ప్రభుత్వం వారి సహకారంతో ఎన్ బి ఎఫ్ జి ఆర్ నాస్పాడ్ వారు కలిసి సంయుక్తంగా ప్రవేశపెట్టిన రిపోర్ట్ ఫిష్ డిసీజెస్ యాప్ గురించి తెలంగాణ మత్స్య రైతులకు సవివరంగా వివరించడం జరిగింది. చివరిగా ప్రశంస పత్రాలను మత్స్య రైతులకు అందించారు. ఈకార్యక్రమంలో బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త, శ్రీ పి. శాంతన్న మత్స్య శాస్త్రవేత్త, శ్రీ శిగా నాగరాజు తాటికొండ భార్గవి, ఖమ్మం, నిజాంబాద్, హానుమకొండ, కామారెడ్డి కొమరం భీమ్, నాగర్ కర్నూల్, సూర్యాపేట హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్గిరి, సిరిసిల్ల జిల్లా నుంచి మత్స్యకారులు సుమారు 30 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** జాతీయ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ని బీహార్ పోలీసులు అడ్డుకుని మరియు అంబేద్కర్ హాస్టల్‌లో దళిత విద్యార్థులను కలవకుండా ఎలా ఆపారో మనమందరం చూశాము, మోడీ మరియు నితీష్ కుమార్ లు రాహుల్ గాంధీ కి ప్రజలలో పెరుగుతున్న ఆదరణ చూసి ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ దేశం లో లేకుండా చేయాలనే దురుద్దేశంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ఒక మతతత్వ బీజేపీ పార్టీ కి త్వరలోనే దేశ ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం అని దానికి ఈ కేసులు, ఎఫ్ఎఆర్ లు స్పష్టమైన సంకేతం అని ఇప్పుడు, దర్భంగా పోలీసులు రాహుల్ గాంధీ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వచ్చిన నివేదికలు పాలిత రాష్ట్రాలలో బిజెపి-ఎన్డీఏ రాజకీయ ప్రతీకారం కొనసాగుతోందని రుజువు చేస్తున్నాయి.రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డిలి ఆదేశానుసారం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్‌లి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ, జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి పాత బస్టాండ్ సెంటర్ లో ఎన్ డి ఏ ప్రభుత్వంలో భాగస్వామ్యం అయినటువంటి జె డి యు బీహార్ రాష్ట్రప్రభుత్వ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ దిష్టి బొమ్మ దహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరితో



పాటు జిల్లా ఉపాధ్యక్షులు బాల గంగాధర్, ఆదర్శ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల మహేష్, క్రాంతి కుమార్, పాలేరు నియోజకవర్గ అద్యక్షులు కిరణ్, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సత్యం (నిప్పు), ఖమ్మం నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఖైజర్,ముదిగొండ మండల అద్యక్షులు నాగరాజు, ఖమ్మం పట్టణ యువజన నాయకులు ఆర్ కె నాయుడు, జితేందర్ నాయుడు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థిని చెరుకూరి నివేదితకు 35వేలు ఆర్థిక సాయం

**తల్లాడ(వైరా), మే 17 (ప్రజా జ్యోతి న్యూస్) :** లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా, వైరా మండల డాక్టర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కాలేజీ ఫీజులు నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని చెరుకూరి నివేదిత కలకత్తాలోని దుర్గాపురం ఎన్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతుంది 4 సంవత్సరం కాలేజీ ఫీజులు నిమిత్తం వైరా మండల డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ దారెల్లి కోటయ్య చొరవతో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రూ35వేలను వైరా సాయిబాబా మందిరంలో నివేదిత తండ్రికి అందించారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ కాపాముర‌ళికృష్ణ మాట్లాడుతూ పై చదువులనిమిత్తం ఆర్థిక స్తోమత లేని అనేక మంది విద్యార్థులని లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా చేయూతనందించిందని తెలిపారు. నిరుపేద విద్యార్థులను ఆదుకోవడంలో క్లబ్బు ఎల్లవేళలా ముందుం టుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ




లగడపాటి ప్రభాకర్ రావు, క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్ మీల్స్ ఆన్ వీల్స్ చింతోజు నాగేశ్వరరావు, డాక్టర్ పెండ్యాల భాస్కరరావు, జిల్లా కమిటీసభ్యులు వైబుచ్చిరామారావు, సభ్యులు గద్దె నీరజ, చెరుకూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

**కూసుమంచి, మే 17 (ప్రజాజ్యోతి) :** మండలంలోని జుజ్జుల్ రావుపేట , చౌటుపల్లి గ్రామాల్లో రైతు గుర్తింపు కార్డు కొరకు నమోదు కార్యక్ర మాన్ని మండల వ్యవసాయాధికారి రామడుగు వాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత రసీదును, విత్తన సంచిని పంట కలం పూర్త య్యే వరకు భద్రపరచుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అను మతి లేకుండా విత్తనాలు అమ్ముతున్నట్లు గమనిస్తే, ఎట్టి పరిస్థితులను అటువంటి వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయరాదని వెంటనే వ్యవ సాయ శాఖ లేదా పోలీసు వారికి సమాచారం అందించాలని తెలియ జేశారు. వేసవి లోతు దుక్కుల ప్రాముఖ్యత, భూసార పరీక్షల ఆవశ్యకత, జీవన ఎరువులు ప్రాముఖ్యత, పామాయిల్ సాగర్ వల్ల ఉపయోగాలు మరియు సబ్సిడీ విధానం, పచ్చి రొట్ట ఎరువుల ఉపయోగాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్, సౌమ్య రైతులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో గ్రామపంచాయతీ కార్మికుడు మృతి

### ప్రగడ సానుభూతి తెలిపిన బిఆర్ఎస్ నాయకులు కేసర సంకీర్త్ రెడ్డి

**తిరుమలాయపాలెం, మే 17, ప్రజా జ్యోతి :** మండల పరిధిలో హస్నాబాద్ గ్రామనికి చెందినా మాగి జాలి ( 55). అనే వ్యక్తి గ్రామపంచాయతీ లో పరిశు ద్య కార్మికుడిగా పనిచేస్తున్నాడు. శనివారం గ్రామపంచాయతీ సంబంధించిన పనిలో నిమగ్నమై తిరిగి మధ్యాహ్నం సమయంలో భోజనానికి స్వగృహానికి వెళ్లి భోజనం



చేసిన అనంతరం కాసేపు ఇంట్లో సేద తీరగ. కొద్దీ సేపటికి గుండె దగ్గర నొప్పి వస్తుందని అతని భార్యకి చెప్పాడు. హుటా హుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో తీవ్ర గుండె నొప్పి రావడం తో మార్గమధ్యంలో తుది శ్వాస విడిచాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు కీసర సంకీర్తన రెడ్డి స్పందించారు. అకస్మాకంగా గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి చెందడం బాధాకరమని ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపారు.

## ఖైదీలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి జడ్జి మారగాని



**సత్తుపల్లి, మే 17 (ప్రజా జ్యోతి) :** న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా పట్టణంలో లోని సబ్ జైల్ ను ఆరవ అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాసరావు శనివారం సందర్శించారు. ముందుగా జైలు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించినారు. అనంతరం ఖైదీ లతో సమావేశమై చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, క్షణిక ఆవేశానికి పోయి జీవితాన్ని పాడు చేసుకోవద్దని, తెలిసి, తెలియక తప్పులు చేసి శిక్షలు భరించవద్దు అని, చట్టాల గురించి తెలియ చెప్పినారు. న్యాయం అందరికీ ఒకటేనని,చట్టాలపై అవగాహన పెంచుకొని నేరాలకు దూరంగా ఉండాలని వారందరికీ తెలియజేశారు. ఆయన వెంట సీనియర్ సివిల్ జడ్జి ఎస్ కే మీరా సాహెబ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి ఎస్ ఎన్ సుమబాల, సబ్ జైల్ సూపర్డెంట్ కుటుంబ రాజు, జైల్ అడ్వకేట్ విజయ్ కుమార్,కోర్టు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

## మే 19న మండల కార్యాలయ ముట్టడి

### సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా

**పెనుబల్లి, మే 19, (ప్రజాజ్యోతి) :** పెనుబల్లి మండల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం కై 19వ తారీకు ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాలని, సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠ్రలావు పిలుపునిచ్చారు. అనంతరం చలమాల విఠ్రలావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు పేదలందరికీ ఇవ్వాలని, రాజీవ్ వికాస్ పేరు మీద ఇచ్చే లోను పార్టీలకతీతంగా అందరికీ ఇవ్వాలని, మహిళలకు 2500 తక్షణమే ఇవ్వాలని, రైతు భరోసా నాలుగు ఎకరాల వరకే ఇచ్చారు. మిగిలిన వారికి తక్షణమే రిలీజ్ చేయాలని, బ్రహ్మాలకుంట, లంకపల్లి, పార్థసారథి పురం, నీరుపేదలైన గిరిజనులకు పోడు భూములకు కరెంటు సౌకర్యం కల్పించాలని, రేషన్ కార్డులు తక్షణమే ఇవ్వాలని, సర్వేల పేరుతో లేట్ చేయటం సరి కాదని ఆయన అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరపతి రావు మాట్లాడుతూ అనేక గ్రామాల్లో పేద ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఇంటి సౌకర్యం లేక బ్యాంకు రుణాలు అందక, కనీస అవసరాలు తీర్చుకోలేని స్థితిలో ఉన్నారని మా సర్వేలో వెలువడిందని, వాటి పరిష్కారం కోసం ఈ నెల 19వ తారీఖున ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సర్వే కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తడికమళ్ళ చిరంజీవి, రాజునేని మంగమ్మ, బేతి తిరుపతమ్మ, రజిని, కృష్ణకుమారి, రంబాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే సమాజంలో అసమానతలను తగ్గించే అవకాశం

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఉన్న వనరులను ఉపయోగించుకొని విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదిగి ఇతరులకు తోడ్పాటు అందించాలి**

**పోటీ వ్యవస్థకు అనుగుణంగా విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పని చేయాలి**

**శ్రీ మిత్ర, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి ఫలితాలలో ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ విద్యార్థులకు ప్రోత్సాహక నగదు, ల్యాప్‌టాప్ లు, దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక చదువు కోసం చేసే సేవ శాశ్వతంగా నిలిచి పోతుందని, విద్యార్థులు బాగా చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి, మరో నలుగురి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ కార్యాలయంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థులకు శ్రీ మిత్ర ఫౌండేషన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు లక్షల విలువైన ప్రోత్సాహక నగదు, ల్యాప్ టాప్ లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్హోముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు మన భవిష్యత్తు పౌరులు మాత్రమే కాక, దేశ అభివృద్ధికి పాలకులు కావాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని అవకాశాల్లో ముందంజలో ఉండాలని, ఇలాంటి ప్రోత్సాహకాలు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. మనం ఎక్కడ, ఏ ప్రాంతంలో పుట్టాం, ఎలాంటి పరిస్థితుల్లో పెరిగాం వంటి అంశాలు మన చేతిలో లేవని, మనం చేసే శ్రమతో మన పరిస్థితులను మార్చుకోవచ్చని అన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తగ్గించేందుకు విద్య ఎంత గానో ఉపయోగపడుతుందని తెలిపారు. మనం నిర్దేశించుకున్న లక్ష్యం సాధించే వరకు శ్రమ కొనసాగించాలని, చివరి మెట్టు ఎక్కే వరకు దేవుని దర్శనం కాని విధంగా ఓపికగా శ్రమిస్తేనే మంచి సక్సెస్ దొరుకుతుందని అన్నారు. ఆశించిన ఫలితం రాని సమయంలో నిరుత్సాహ పడకుండా మరింత మెరుగ్గా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో అద్భుతమైన విజయాలు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ అభినందిస్తూ, పదవ తరగతి ఫలితాల్లో వచ్చిన ఫలితాలతో సంతృప్తి పడకుండా జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని, అప్పటి వరకు నిరంతరాయంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. దేశంలో సంస్కరణలు వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్య, వైద్య రంగాల పట్ల కొంత నిర్లక్ష్యం జరిగిందని అన్నారు. ప్రస్తుతం విద్యా, వైద్యం పట్ల ప్రభుత్వం అధిక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలు శ్రద్ధ వహించాలని,హౌవి ఉచిత పాఠశాలలు అనే ఆలోచన తీసివేయాలని, ప్రజలు చెల్లించిన పన్నులతోనే ప్రభుత్వ ఉపాధ్యాయులు జీతాలు తీసుకుంటున్నారని, ప్రైవేటు పాఠశాలల్లో ఎలాగైతే ప్రశ్నిస్తామో అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా తల్లిదండ్రులు ప్రశ్నించాలని కలెక్టర్ కోరారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా ఉపయోగించు కుంటూ గొప్ప స్థాయికి చేరుకోవాలని అన్నారు. చిన్న వయస్సులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించు కోవాలని, లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని, భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నెల జరిగే పేరెంట్ టీచర్స్ సమావేశాలకు రెగ్యులర్ గా హాజరు కావాలని, పిల్లలు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో గమనించి, దానిని క్రమ పద్ధతిలో మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులతో కలిసి తల్లిదండ్రులు పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఇంటిలో కూడా పిల్లలు తప్పనిసరిగా కొంత సమయం చదివేలా చూడాలని అన్నారు. ప్రజల కోరికలోమార్పు వస్తే ఆటోమేటిక్ గా ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుందని అన్నారు. మంచి పాఠశాలలు, మంచి ఆస్పత్రులు కావాలని, ఓటు హక్కు వినియోగ సమయంలో ఈ డిమాండ్లను ప్రజాప్రతినిధుల ముందు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. గతంలో అమ్మాయిలకు చదువుకునే అవకాశం లభించలేదని, నేడు విద్యార్థులకు విద్య అవకాశాలు సులభంగా లభిస్తున్నాయని వీటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మనం ఎదిగే క్రమంలో అనేక మంది నిరుత్సాహపరుస్తారని, దొరికిన దానితో సంతృప్తి చెందమని ఉచిత సలహాలు అందిస్తారని, మనం నిర్దేశించుకున్న లక్ష్యం దిశగా ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో పనిచేస్తూ వెళ్లాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని విద్యార్థులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట తీసుకున్నారు. ప్రభుత్వ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటానికి సేవా సహాయాలు చేస్తూ విద్యార్థులకు విమాన ప్రయాణంతో ఢిల్లీకి 3 రోజుల విద్యా యాత్ర పార్లమెంట్ భవన్, రాష్ట్రపతి భవన్, ఇతర జాతీయ ప్రాముఖ్యత కలిగిన స్థలాలను సందర్శించే విధంగా మరిచిపోలేని అనుభూతి కల్పిస్తున్న శ్రీ మిత్రా ఫౌండేషన్, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ప్రతినిధులను జిల్లా కలెక్టర్ అభినందించారు. అనంతరం ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వృద్ధులకు వీల్ చైర్స్, ట్రై సైకిల్ లు, సామినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థలకు ల్యాప్ టాఫ్ లు కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, శ్రీ మిత్రా గ్రూప్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్, డైరెక్టర్లు రంగా శ్రీనివాస్, పాలవరపు శ్రీనివాస్, చారుగుండ్ల రవికుమార్, చెరుకూరి యుగేందర్, నాగసాయి గ్యాస్ నగేష్, ఎన్ఆర్ఐ బాధ్యులు బయ్యన్న బాబు, బోనాల రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, పసుమార్తి రంగారావు, వాసిరెడ్డి శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఉచిత మెగా వైద్య శిబిరం

**ప్రారంభించనున్న ప్రముఖ న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ**

**ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు**



**నెలకొండపల్లి, మే 17 (ప్రజా జ్యోతి) :** నేడుహోస్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్ (ఎన్జీఆర్) ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మారుతున్న జీవనశైలి ఆహార అలవాట్ల వలన ప్రజలు వివిధ రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్నారన్నారు. యుక్త వయసు నుండి బీపీ, షుగర్, థైరాయిడ్, జీర్ణకోశ వ్యాధులు, గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధులు, మోకాళ్ళ నొప్పులతో పాటు ఇంకా అనేక రకాల వ్యాధులు సంక్రమిస్తున్నాయన్నారు. చిన్న సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తులు, చిరు వ్యాపారం చేసుకుని జీవించే సామాన్య ప్రజానీకానికి వ్యాధులు సంక్రమించిన ఎడల వైద్య ఖర్చులు భరించడం చాలా కష్టతరంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో సమాజమే దేవాలయంగా ప్రజలే దేవుళ్ళుగా భావించి సామాజిక సేవా భావంతో నిరంతరం రాజకీయాలకతీతంగా కష్టజీవులు, చిన్న సన్నకారు రైతుల పక్షాన జీవితాంతం కృషిచేసిన అమరజీవి నూతక్కి గంగాధరరావు పేరుతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గత 29 నెలలుగా నేలకొండపల్లిలోని సిపిఐ(ఎం) కార్యాలయంలో ప్రతి నెల రెండవ ఆదివారం వైద్య నిపుణులచే ఉచిత వైద్య సేవలు అందించడంతోపాటు బీపీ, షుగర్, గ్యాస్, బ్లడ్ క్యాన్సర్ లకు సంబంధించిన మందులు నెలకి సరిపడా కేవలం 100 రూపాయలకే అందజేస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు ప్రతి నెల ఉచిత కంటి వైద్య పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. 2023 ఆగస్టు 27, 28 తేదీలలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ఎన్జీఆర్ ఫౌండేషన్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో అమెరికన్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి వారి సహకారంతో 374 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు చేయించడం జరిగిందన్నారు. 2024 ఫిబ్రవరి 18వ తేదీన 9 మంది సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్లచే మెగా వైద్య శిబిరం నిర్వహించి 380 మందికి వైద్య సేవలు అందించామన్నారు. 2024 ఆగస్టు 31వ తేదీన స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ హైదరాబాద్, ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం వారి సహకారంతో నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో బసవతారకం హిందూ అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారిచే 180 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించడం జరిగిందన్నారు. గత 28 నెలలుగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలలో వచ్చిన అనుభవాలు, డాక్టర్లు చేసిన సూచనలతో సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్లచే ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయుటకు నిర్ణయించామన్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో నేలకొండపల్లి మండలంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రముఖ న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ ప్రారంభిస్తారన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ఏటుకూరి రామారావు ఎంబిబిఎస్, సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్, డాక్టర్ లింగా సాయిభార్గవ్ ఎండి, డిఎం కార్డియాలజీ, డాక్టర్ మురుకొండ వినోద్ బాబుహో ఎండి, డిఎం, నెఫ్రాలజీ, డాక్టర్ దొంతల అభిషేక్ ఎమ్మెస్, ఎంసిహెచ్, న్యూరాలజీ, (గోల్డ్ మెడలిస్ట్), డాక్టర్ బుగ్గవీటి గౌతమ్ ఎంబిబిఎస్, ఎంఎస్, ఆర్థోపెడిక్, డాక్టర్ పి చంద్రశేఖర్ ఎంబిబిఎస్, ఎంఎస్, జనరల్ సర్జరీ అండ్ లాప్రోస్కోపిక్, డాక్టర్ గుడిపూడి రాజేష్, ఈఎన్టి (చెవి ముక్కు గొంతు ప్రత్యేక వైద్య నిపుణులు), డాక్టర్ కొల్లి అనుదీప్ ఎంబిబిఎస్, ఎండి, కన్సల్టెంట్ ఫిజీషియన్, డాక్టర్ కురెల్లి పవన్ కళ్యాణ్ ఎంబిబిఎస్, పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందిస్తారన్నారు. మరిన్ని వివరాలకు 9490098225, 9030897480, 9949592544, 9110 364581 నంబర్లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.